## సంక్షేమ పథకాలు కొనసాగాలంటే

# బీఆర్ఎస్‌కే ఓటెయ్యండి

■ కాంగ్రెస్ ఐదు రాష్ట్రాల్లో జరుగుతున్న ఎన్నికల్లో ఇవ్వని హామీలు తెలంగాణలోనే ఎందుకు ఇస్తుంది ■ మేడిపల్లి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్

మేడిపల్లి, నవంబర్ 20 : తెలంగాణలో సంక్షేమ పథకాలు కొనసాగలంటే బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలని రాష్ట్ర ప్రణాళిఖబూ సంఘం ఉపాధ్యక్షుడు, వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి బోయినపల్లి వినోద్‌కుమార్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే బీఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు, జడ్పీ మాజీ చైర్‌పర్సన్ తుల ఉమ ఆధ్వర్యంలో నిర్వహించిన రోడ్ షో, ఎన్నికల ప్రచారంలో వినోద్‌కుమార్ పాల్గొని మాట్లాడారు. ఐదు రాష్ట్రాల్లో ఎన్నికలు జరుగుతున్నాయని, కాంగ్రెస్ ఆ రాష్ట్రాల్లో ఇవ్వని హామీలు తెలంగాణలోనే ఎందుకు హామీలు ఇస్తుందని, ప్రజలు గమనించి ఓటు వేయాలని కోరారు. ఇంగిత జ్ఞానం లేని రేవంత్‌రెడ్డి 3 గంటల కరెంట్ ఇస్తామని, 10 హెచ్‌పీ కరెంట్ మోటర్లు పెట్టుకోవాలని అంటున్నాడన్నారు. తెలంగాణలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటు వేసి కేసీఆర్‌ను ముఖ్యమంత్రిని చేయాలన్నారు. అనంతరం మేడిపల్లిలో మినీ ట్యాంక్‌బాండ్, మైదానం, జూనియర్ కాలేజ్ కావాలని కోరగా లక్ష్మీనరసింహారావు మాట్లాడుతూ ఎమ్మెల్యేగా గెలిపించిన సంవత్సరం లోపు వాటిని పూర్తి చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. దోనకంటి వంశీరావు ఆధ్వర్యంలో పోరుమల్ల గ్రామానికి చెందిన 40 మంది యువకులకు బీఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మార్కెట్‌లో కారు గుర్తుకు ఓటు వేయాలని ఎన్నికల ప్రచారం చేశారు. మేడిపల్లి గ్రామానికి చెందిన బొంగోని చిన్న గంగారాం రోడ్డు ప్రమాదంలో గాయపడగా పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జడ్పీ ఉపాధ్యక్షుడు వొద్దినేని హరిచరణ్‌రావు, ఎంపీటీసీలు అంకం వినోద, విజయసాగర్, మకిలి దాస్, మాజీ సర్పంచులు బొంగోని రాజాగౌడ్, అంగడి ఆనంద్‌కుమార్, నాయకులు రావు శ్రీనివాస్‌రావు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



మేడిపల్లి మార్కెట్‌లో కారు గుర్తుకు ఓటు వేయాలని కోరుతున్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు

# నేను మీ సేవకుడిని

■ ఆశీర్వదించండి.. మరింత అభివృద్ధి చేస్తా
■ మీ వెంటే ఉంటా.. అండగా నిలుస్తా
■ బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి, సంక్షేమం
■ ప్రతిపక్షాలను నమ్మితే మోసపోతం
■ వేములవాడ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనర్సింహారావు
■ మేడిపల్లి, భీమారం, కథలాపూర్ మండలాల్లో ఎన్నికల ప్రచారం




దమ్మన్నపేటలో లక్ష్మీనరసింహారావుకు స్వాగతం పలుకుతున్న మహిళలు

మేడిపల్లి, నవంబర్ 20: ‘ నేను మీ సేవకుడిని. సీఎం కేసీఆర్ ఆశీర్వాదంతో మీ ముందుకు వ చ్చా. ఆశీర్వదించండి. నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో మరింత అభివృద్ధి చేస్తా. ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ మీ కోసం పని చేస్తానని’ వేములవాడ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనర్సింహారావు ప్రజలకు పిలుపునిచ్చారు. భీమారం మండలం మన్నెగూడెం, మేడిపల్లి మండలం దమ్మన్నపేట, కల్వకోట, మాచాపూర్ గ్రామాల్లో సోమవారం రోడ్ షో, ఎన్నికల ప్రచారం చేపట్టగా, మహిళలు బో నాలు, బతుకమ్మలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా లక్ష్మీనర్సింహారావు మాట్లాడారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందిస్తూ వారి జీవితాల్లో వెలుగులు నింపుతున్న ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అని కొనియాడారు. కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ప్రాంత అభివృద్ధిని విస్మరించడంతో ప్రజలు అనేక సమస్యలతో సతమతమయ్యారన్నారు. కోట్లాడి సాధించుకున్న తెలంగాణ సీఎం కేసీఆర్ నాయకత్వంలో తొమ్మిదిన్నరేండ్లలో ఏ విధంగా అభివృద్ధి చెందిందో.. ప్రజలు ఆలోచన చేయాలన్నారు. రైతులకు పెట్టుబడి సాయం, రైతు బంధు, నాణ్యమైన కరెంట్‌తోపాటు రైతు బీమా పథకం ద్వారా రూ.5 లక్షలు అందజేసి రైతు కుటుంబానికి భరోసా కల్పించారని పేర్కొన్నారు. గ్రామంలోని అర్హులైన వారందరికీ పెన్షన్‌లు అందాలనే ఉద్దేశ్యంతో తెలుపు కార్డు ఉన్న యజమానికి సౌభాగ్యలక్ష్మి పథకం ద్వారా నెలకు రూ.3వేల జీవన భృతి ఇస్తామని, కేసీఆర్ బీమా ద్వారా రూ.5 లక్షలు అందించనున్నారని తెలిపారు. పేదింటి ఆడబిడ్డల వివాహాలకు సాయం చేసేందుకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు ప్రవేశపెట్టి ఆదర్శంగా నిలిచారన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా తెలంగాణలోని బీడు భూములు సస్యశ్యామలం చేశారన్నారు. అందరి గురించి ఆలోచన చేసే కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రి చేయాలని తెలిపారు. మాజీ జడ్పీ చైర్మన్ తుల ఉమ మాట్లాడుతూ 60 ఏండ్ల కాంగ్రెస్ పాలనలో మన బతుకుల్లో మార్పు వచ్చిందా..? అని ప్రశ్నించారు. కోట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో రెండు పంటలు పండించుకుంటూ సుఖసంతోషాలతో ఉన్నారన్నారు. మహిళలకు, బీసీలకు, ఉద్యమకారులకు ప్రత్యేక స్థానం ఉంటుందని తెలిపిన బీజేపీ, దొంగ దారిన వేరే వారికి బీ ఫాం ఇచ్చి మోసం చేసిందని గుర్తు చేశారు. కోట్లాడి తెలంగాణ తెచ్చిన, ఉద్యమ పార్టీ బీఆర్ఎస్ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తే రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి అభివృద్ధి చేస్తున్న కేసీఆర్‌ను ముఖ్యమంత్రి చేయాలని తెలిపారు. మన్నెగూడెం గ్రామానికి చెందిన కల్లెడ శంకర్, కల్వకోటకు చెందిన 20 మంది యువకులు, వల్లంపల్లి గ్రామానికి చెందిన హిందు సేనా యూత్, వయోలైన్స్ యూత్, పెరుక సంఘం అధ్యక్షుడు, సభ్యులు 70 మంది బీఆర్ఎస్‌లో చేరారు. ఇక్కడ జడ్పీ ఉపాధ్యక్షుడు వొద్దినేని హరిచరణ్‌రావు, మాజీ మార్క్‌ఫెడ్ చైర్మన్ లోక బాపురెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండలాధ్యక్షుడు వంగ వెంకటేశం, సర్పంచ్‌లు కాచర్ల సురేశ్, ఆదె హన్మక్క, లక్ష్మిరాజం, వెల్మ సమత, నవీన్‌రెడ్డి, కుందూరి బాలరాజు, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు చెన్నమనేని రవీందర్‌రావు, ఆదె రాజన్న, నాయిన మమత, రవిగౌడ్, అంకం వినోద, విజయసాగర్, మకిలి దాస్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు క్యాతం సత్తిరెడ్డి, మండల ఉపాధ్యక్షుడు నలువాల వెంకటేశ్ ఉన్నారు.

### తెలంగాణను దొంగల చేతిలో పెట్టవద్దు

కథలాపూర్, నవంబర్ 20: ‘ఎంతోమంది అమరుల త్యాగాలతో… ఏండ్ల పాటు కొట్లాడి సాధించుకున్న తెలంగాణను దొంగల చేతిలో పెట్టవద్దు.. ఆలోచన చేసి కారు గుర్తుకు ఓటు వేసి కేసీఆర్‌ను మూడోసారి సీఎంను చేయాలి’ అని వేములవాడ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనర్సింహారావు పేర్కొన్నారు. సోమవారం తక్కళ్లపెల్లి గ్రామంలో గడపగడపకూ గులాబీ జెండా కార్యక్రమంలో భాగంగా మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. గ్రామాల్లో మహిళలు బోనాలు, బతుకమ్మలతో, గంగపుత్రులు వలలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా చల్మెడ మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ నాయకత్వంలో కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకువెళ్తున్నదని, దేశంలో ఎక్కడా లేని విధంగా రైతు బంధు, రైతు బీమా, ఆసరా పింఛన్లు, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వంటి సంక్షేమ పథకాలు అందిస్తూ అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని కొనియాడారు. అలాంటి బంగారు తెలంగాణను దొంగల చేతిలో పెట్టి మోసపోవద్దని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ ఫలాలు సక్రమంగా అందాలన్నా.. రాష్ట్రం మరింత అభివృద్ధి చెంది పేద ప్రజల బ్రతుకుల్లో వెలుగులు నింపాలన్నా.. మళ్లీ ఒక్కసారి కారు గుర్తుకు ఓటెయ్యాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ నాయకులు మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి మాట్లాడుతూ.. గ్రామాల్లో ఇప్పటి వరకు అనేక సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు చేసుకున్నామని, మరింత అభివృద్ధి చెందాలంటే ప్రజలందరూ ఆలోచించి కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా చల్మెడ లక్ష్మీనరసింహారావును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జడ్పీటీసీ నాగం భూమయ్య, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గడీల గంగాప్రసాద్, సర్పంచ్ మొలిగె లక్ష్మి, శ్రీనివాస్, ఎంపీటీసీ జిల్లా లక్ష్మి, రాజు, వైస్ ఎంపీపీ గండ్ర కిరణ్‌రావు, నాయకులు మేడిపెల్లి సాయిరెడ్డి, మేడిపెల్లి ఆదిరెడ్డి, ఎండీ ఇర్ఫాన్, పొన్నం నరేందర్, కోట శంకర్ తదితరులు పాల్గొన్నారు.



తక్కళ్లపెల్లిలో ప్రజలకు అభివాదం చేస్తున్న చల్మెడ లక్ష్మీనరసింహారావు

## బీఆర్ఎస్ నేతల ప్రచారం



గంభీర్‌పూర్‌లో కారుగుర్తుకు ఓటు వేయాలని కోరుతున్న ఎంపీపీ

కథలాపూర్, నవంబర్ 20: గంభీర్‌పూర్ గ్రామంలో సోమవారం ఎంపీపీ జవ్వాజి రేవతి ఇంటింటా ప్రచారంలో పాల్గొన్నారు. బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనర్సింహారావుకు మద్దతుగా కారు గుర్తుకు ఓటు వేయాలని కోరుతూ ఇంటింటా ప్రచారం చేశారు. కేసీఆర్ మూడోసారి సీఎం కావాలంటే అందరూ కారు గుర్తుకు ఓటు వేసి చల్మెడను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ పోతు సింధూజ, రాజశేఖర్, ఉప సర్పంచ్ జవ్వాజి శ్రీనివాస్, శీలం మోహన్‌రెడ్డి, ఎన్నమనేని సాగర్‌రావు, నస్కూరి భాస్కర్, తుర్తి దేవేందర్, పబ్బ శ్రీధర్, ఓలెపు మారుతి, మ్యాదరి వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.



సిరికొండలో ఓటు అభ్యర్థిస్తున్న నాయకులు

సిరికొండ గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు గడపగడపకూ ప్రచారం చేశారు. కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నాంపెల్లి లింబాద్రి, నాయకులు చుక్క దేవరాజం, బత్తుల నరేశ్, జుంబర్తి నర్సింగం, గుంట మహేశ్, ముక్దం, ముంజ నవీన్, చిట్యారి మహేశ్, పాటె శేఖర్, గట్ల మహేశ్, చౌలమద్ది లక్ష్మణ్, గంగాధర్ పాల్గొన్నారు.

మేడిపల్లి, నవంబర్ 20: భీమారం మండలం గోవిందారం గ్రామంలో సోమవారం వేములవాడ బీఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు కూతురు నివేదిత కారు గుర్తుకు ఓటు వేయాలని ఎన్నికల ప్రచారం చేశారు. ఇంటింటికీ తిరుగుతూ మ్యానిఫెస్టో కరపత్రాలు అందజేస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ గాజోజి చారి, ఎంపీటీసీ నెల్లుట్ల పూర్ణిమ, ప్రభాకర్, బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు ఈరవేని గంగాధర్, ఏఎంసీ డైరెక్టర్ గండ్ర సురేందర్‌రావు, పీఏసీఎస్ డైరెక్టర్ చీటీ దిలీప్‌రావు, అడ్వకేట్ తన్నీరు శ్రీనివాస్‌రావు, నాయకులు తిరుమల్, సురేశ్, నరేశ్, నవీన్, రాజు, గణేశ్, సత్యం, లచ్చయ్య, వెంకటేశ్, శంకర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



ప్రచారంలో లక్ష్మీనరసింహారావు కూతురు నివేదిత